మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**కోయిల్‌కొండ,జులై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పర్ణికరెడ్డి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కుల విషయంలో లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఇబ్రహీంనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మొహరం ఉత్సవాలలో భాగంగా జలాపై ప్రతిష్టించిన బిబి ఫాతిమా పీరును ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్‌విండో ఛైర్మన్ నరసింహారెడ్డి, పెరికివీడ్ సత్యపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేందర్‌నాయక్, పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రవినాయక్, నాయకులు పిట్ల శేఖర్, గౌస్, ఎం.రామస్వామి, ఎం. రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులకు
# నిధులు కేటాయించాలి..
### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి జులై 16 ప్రభాతవార్త :** గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి సోమవారం సిఎం రేవంత్ రెడ్డి ని కలిశా రు. ఈ సందర్భంగా గట్టు ఎత్తుపోతల పథకం రిజర్వా యర్ నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని, గద్వాల లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా నిధులు కేటాయించాలని వినతిపత్రం ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పలు అభివృద్ధి పనుల పై వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్ నందు సీఎం క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కలిసి నియోజకవర్గంలోని నెట్టెంపాడు, ర్యాలంపాడు రిజర్వాయర్ల నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకు నిధులు విడుదల చేయాలని, అదేవిధంగా గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం నిధులను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి అయ్యే విధంగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి నిధులను విడుదల చేసి గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. పీఎం సానుకులంగా స్పందించి ఎమ్మెల్యే చెప్పిన వాటి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టి త్వరగా పూర్తి అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.



సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధి పనులకు నిధులివ్వాలని వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే

## కేఎల్ఐ కాల్వల మరమ్మత్తులను
# వెంటనే పూర్తి చేయాలి...
### నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జులై 16 ప్రభాతవార్త:** వ్యవసాయ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం డీ-7,డీ-8, డీ-9 కాల్వల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష రెడ్డి సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. మంగళవారం తూడుకుర్తి గ్రామం మీదుగా వనపర్తికి వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆయన ప్రారంభించిన అనంతరం బస్సు నడుపుకుంటూ తూడుకుర్తి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం కాలువలను పరిశీలించి వనపర్తి డీజీ మధుసూదన్‌రావుతో మాట్లాడి కాల్వల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయడం జరుగుతుందని, ఎలాంటి సాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు ఉన్నారు.



కాల్వ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఆర్టీసి బస్సులో
# రూ.36లక్షలు చోరీ..
### జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సులో ఓ ప్రయాణీకుడి నుంచి రూ.36లక్షలు చోరీ అయిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల బస్టాండ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్న దామోదర అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం రూపాయలు 36 లక్షలు తనవెంట తీసుకొని హైదరాబాద్‌లోని ఎంజిబిఎస్ బస్టాండ్‌లో టికెట్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సులో లక్కీ టికెట్ తీసుకుని కర్నూలు వెళ్లేందుకు పయనమయ్యాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న డబ్బుల బ్యాగును సీటుపై ఉన్న రాక్‌లో పెట్టి కూర్చున్నాడు. మధ్య మధ్యలో బ్యాగు చూస్తూ జడ్చర్ల దగ్గరకు చేరుకోగానే నిద్రకు ఉపక్రమించాడు. జడ్చర్ల బస్టాండ్‌కు చేరుకోగానే లేచి బ్యాగుని చూడగా అందులో డబ్బులు లేకపోవడాన్ని గమనించాడు. తోటి ప్రయాణీకులను బ్యాగుకు సంబంధించి ఆరా తీయగా ఒక వ్యక్తి అటూ ఇటు తిరుగుతూ తరచూ బ్యాగును చూస్తూ అనుమానాస్పదంగా కనిపించాడని, జడ్చర్ల రాగానే బస్సు దిగి వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో బస్సు డ్రైవర్ కండక్టరు జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి విషయాన్ని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని బస్టాండ్ ఆవరణలో ఉన్న సిసి కెమెరాల ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు సిఐ ఆదిరెడ్డి తెలిపారు.

**తన చెల్లెలు కోసం....** అంత డబ్బు వెంట ఎందుకు తీసుకెళ్తున్నావని పోలీసులు ప్రశ్నించగా కర్నూల్లో నివసిస్తున్న తన చెల్లెలుకు డబ్బులు అత్యవసరంగా ఉండడంతో తన పిఎఫ్ ఖాతాలో ఉన్న రూ. 29 లక్షలు డ్రా చేసుకుని మిగతా సొమ్ము బయట వ్యక్తులతో సర్దుకొని రూ. 36 లక్షలు తన చెల్లికి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

## సీఎం నిర్వహించిన
# సమీక్ష సమావేశంలో కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆయా శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లాకలెక్టర్లతో ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, సీజనల్ కండిషన్స్, ఆరోగ్యం, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య లా అండ్ ఆర్డర్, భద్రత సంబంధిత సమస్యతో పాటు యాంటి డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)శాంతికుమారి, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఆయా ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.



సమీక్ష సమావేశంలో జిల్లా శాఖ అధికారులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్..!

- పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు పోరాడుతాం
- ఏ ఒక్క గ్యారంటీ అమలు కాలేదు
- ఫ్రీ బస్సుతో ఎవరు హ్యాపీగా లేరు ఎంపి డికె అరుణ
- రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ఫైర్




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త :** రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని ఎంపి డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఇదెక్కడి న్యాయమంటూ ప్రశ్నించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామని చెప్పి ఇప్పుడు సవాలక్ష కొర్రీలు పెట్టడం ఏంటన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడేమో రేషన్‌కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని కండీషన్స్ అంటున్నారని, ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎలాంటి షరతులు ఉండవని, ఆనాడు చెప్పినోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారని, వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారిగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ఫైరయ్యారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారు.

**గ్యారంటీలతో నిండి ముంచిన కాంగ్రెస్....** ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందని ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. ఒక్క ఆర్టీసి బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరని చెప్పారు. ఇప్పటి వరకూ రూ. 4 వేల పెన్షన్ ఇవ్వలేదని, కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ఆ రోజు బిజెపి స్పష్టంగా ఇదే విషయాన్ని చెప్పినా మమ్మల్ని నమ్మలేదని ఇప్పుడు అదే నిజమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని, కాంగ్రెస్ పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బిజెపి పోరాడుతుందని, అప్పటివరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క ఎమ్మెల్యే లేకున్నా ప్రతి కార్యకర్త, నాయకుల కృషితో పాలమూరు ఎంపిగా డికె అరుణమ్మను గెలిపించుకున్నామని, అదే స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అత్యధికంగా బిజెపి అభ్యర్థులు గెలుపొందే దిశగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే బూత్‌స్థాయి కమిటీ సభ్యులు ప్రజలతో మమేకమై వారి అవసరాలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పని చేయాలని కోరారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలంటే అధికారం ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. పద్మజారెడ్డి, పడాకుల బాలరాజు, ఎగ్గణి నర్సిములు, వీరబ్రహ్మాచారి,రవిందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, బురుజు రాజేందర్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్. రమేష్‌కుమార్, రాజేష్, పద్మవేణి, శ్రీనివాస్‌గౌడ్, నిరంజనమ్మ, క్రిష్ణవర్ధన్‌రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో రైతులకు
# రూ.2లక్షల రుణమాఫీ..
### వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**కొత్తకోట జులై16 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చన మాటకు కట్టుబడి వచ్చే నెలలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాడని అందుకు మార్గదర్శకాలు కూడా సిద్ధమయ్యాయని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం సత్యహళ్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, అమడబాకుల-భూత్కూర్ గ్రామాల మధ్య నిర్మించిన నూతన బ్రిడ్జి, అమడబాకుల గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ, వడ్డెవాట గ్రామంలో బిటిరోడ్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యాహళ్లి గ్రామంలో మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామంలో ఆలయం చెట్టూ ప్రహరీ గోడకు నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. తప్పకుండ నిధులు మంజూరు చేసి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనానికి లక్షకు పైగా అదనపు ఖర్చు అయిందని అట్టి నిధులు మంజూరు చేయాలనీ గ్రామ వార్డు సభ్యులు శ్రీనివాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అదనపు ఖర్చుల కోసం ప్రత్యామ్నాయం ఆలోచించి న్యాయం చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం భూత్కూర్ గ్రామాల మహిళలతో మాట్లాడారు. మిషన్ భగీరథ నీళ్ల సరిగ్గా రావడం లేదని వచ్చే నీటిలో కూడా నాచు, పురుగులు వస్తున్నాయని ఆ నీటిని తాగలేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సీజనల్ వ్యాధులు వస్తున్నాయని తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బ పాఠశాలలో అదనపు గదులకు నిధులు మంజూరు అయ్యాయని పనులు నాణ్యవంతంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వం పాఠశాలలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు త్వరితగతిన పూర్తి చేసుకుందామని సూచించారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అందుకు -మిగతా4లో..

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు నిర్వహించాలి..

### ఉప్పల్ బగాయత్‌లో కేటాయించిన 5 ఎకరాల స్థలం అభివృద్ధి ట్రస్టు ద్వారా కాకుండా మహాసభ ద్వారా జరగాలి
### రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ ఛైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్



మాట్లాడుతున్న మిడిదొడ్డి శ్యాంసుందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై16 ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు గత తొమ్మిది ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదని తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటి ఛైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య హాస్టల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య మహాసభ బైలా ప్రకారంప్రతి రెండు ఏళ్లకు ఎన్నికలు నిర్వహిం చాలని ఉందని, కానీ గతతొమ్మిదేళ్లుగా ఏకపక్ష నిర్ణయంతోనే ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఒకే వ్యక్తి కొనసాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ బాగాయత్‌లో ఆర్యవైశ్య మహాసభకు కేటాయించిన ఐదుఎకరాల స్థలానికి సంబంధించి అభివృద్ధి బాధ్యతలు పూర్తిగా మహసభ ద్వారా జరగాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ట్రస్టుకు అప్పగిస్తే పేద ఆర్యవైశ్యబిడ్డలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రతిపేద ఆర్యవైశ్య బిడ్డలకు న్యాయం జరగాలంటే మహాసభ ద్వారా అభివృద్ధి జరిగే ఇధంగా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా మహాసభ నియమ, నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్యవైశ్య సంఘం జిల్లాఅధ్యక్షుడు పాలాదిరామ్మోహన్, నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నారాయణపేట శంకు ఉమేష్, వనపర్తి కల్వరాజు, గద్వాల మేడిశెట్టి బాలస్వామి, రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్‌గుప్తా, రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, చంద్రకుమార్, భీమా ప్రభాకర్, సాయికిశోర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చక్రధర్‌గుప్తా, వెంకటేశ్వర్లు, ఎదిరె ప్రమోద్, సుజేంద్రశెట్టి, బల్సా శ్రీరాములు, కల్మిచ్చల రమేష్, రామ్మోహన్, బాణాల సునిల్‌కుమార్, శ్రీధర్, సురేష్, జీలకంఠ రవికుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎం సమీక్షలో పాల్గొన్న కలెక్టర్..

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు.



సమీక్షకు హాజరైన కలెక్టర్

## చివరి ఆయకట్టు వరకు
# నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..
### గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి జులై 16 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడికాలువకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగినది. ర్యాలంపాడు రిజర్వాయర్ నీళ్ల విడుదల చేసి ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రస్తుత వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ -మిగతా4లో..



నీటిని వదులుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# స్థానికంలో బిజెపి జెండా ఎగరాల్సిందే

- జిల్లా కార్యవర్గ సమావేశంలో కార్యకర్తలకు ఎంపి డికె అరుణ పిలుపు
- బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి ఆర్గనైజ్ సెక్రెటరీ చంద్రశేఖర్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి
- ఆరు అంశాలతో కూడిన రాజకీయ తీర్మాణాలకు ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై పోరాటాలను చేయాలని తీర్మాణం చేశారు. పాలమూరులో అన్ని స్థానిక సంస్థలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తల విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పాలమూరులో బిజెపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని, అందరూ స్వతహాగా మళ్ళీ మోడీనే ప్రధానిగా ఉండాలని కోరుకున్న ఎన్నిక -మిగతా4లో..

## నాణ్యత,శుభ్రత పాటించకుంటే చర్యలు..

**జడ్చర్లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రాజయ్య**

**టిఫిన్ సెంటర్‌కు రూ. 3 వేల జరిమానా**



టిఫిన్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న కమిషనర్

**జడ్చర్ల,జులై 16 ప్రభాతవార్త :** హోటల్లో టిఫిన్ సెంటర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు నాణ్యత పరిశుభ్రత లేకుండా ఇష్టారీతిగా హోటళ్లను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాజయ్య నిర్వాహకులకు హెచ్చరించారు. జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని సింధూర హోటల్ ముందు సింధూర టిఫిన్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు ఆహారంలో నాణ్యత లేకపోవడం వలన హోటల్ యజమానికి రూ.3వేల జరిమానా విధించారు. వర్షాకాలం ఉన్నందున డెంగ్యూ, మలేరియా, కలరా) వివిధ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. హోటల్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని లేనిఎడల రూ. 50 వేల వరకు పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు.

**పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి...** వర్షాకాలం దృష్ట్యా దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున పట్టణవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజయ్య సూచించారు. చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు ఇండ్ల మధ్య వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్మికులు, సిబ్బంది డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, మురుగునీరు నెలలో ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నాగేష్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాములు మానవ నేస్తాలు..

**ప్రకృతిలో ఒక భాగమే**

**పర్యావరణ సమతుల్యతలో ప్రముఖ పాత్ర**

**ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా అవగాహన**

**కార్యక్రమంలో అసోసియేట్ ప్రొ॥ సదాశివయ్య**



అవగాహన కల్పిస్తున్న సదాశివయ్య





**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త :** ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా జడ్చర్లలోని డా.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల, వృక్షశాస్త్ర అసోసియేట్ ప్రొ॥ డా. సదాశివయ్య ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, అసోసియేషన్ ఫర్ బయోడైవర్సిటీ కన్సర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఎబిసిడి) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఉదయ మెమోరియల్ స్కూల్, న్యూ సన్‌రైస్ స్కూల్‌లో పాములపై అవగాహన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణంలో పాముల పాత్ర అమోఘమైనదని, ఆహారపు వలలో టీజమా వంతుపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పురాణహితి హసాలలో సైతం వాటి ప్రస్తావన ఉందన్నారు. అంతటి ప్రాశస్త్యం కలిగిన పాములను మానవులు నిర్లక్ష్యంగా చంపేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పాములలో ఉన్న రకాలు విషసహిత, విష రహిత, అర్ధ విష సర్పాల గురించి వాటి గుర్తింపు లక్షణాలు, అవి కాటేస్తే వచ్చే లక్షణాలు, ప్రథమ చికిత్స తదితర అంశాలను తెలియజేశారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పాములకు సంబంధించిన అనేక విషయాలను తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ప్రత్యక్షంగా పాములను చూపించి విద్యార్థులలో భయాన్ని పోగొట్టి విద్యార్థుల చేత పట్టించారు. విచక్షణా రహితంగా పాములను చంపితే వచ్చే పర్యావసనాల గూర్చి విపులంగా వివరించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం మధ్యాహ్నం న్యూసన్ రైస్ స్కూల్‌లో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ రాహుల్, ఉదయ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ బాద్మి వీణా శివకుమార్, రామనాథ్, కీర్తన, సన్‌రైస్ స్కూల్ కరస్పాండెంట్ ఆయూబ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసిడి నుండి బిసిఏలోకి పున్యదీకరణ చేయాలి..

**ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించిన ముదిరాజ్ మహాసభ నాయకులు**



**గద్వాల ప్రతినిధి జులై 16 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలుగు ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగు ముదిరాజులను బిసిడి నుండి బిసిఏలోకి పున్యదీకరణ చేసి తక్షణమే దానిని బిసిఏలో నన్ను మార్చడం జరగాలి. తెలుగు ముదిరాజు అభివృద్ధి కొరకు కార్పోరేషన్ బోర్డును ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలని ఒక చైర్మన్‌ని నియమించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజు మత్స్యకారులకు ఆసరాఫించన్ సౌకర్యం కల్పించాలి. విద్యలో ఎంతో వెనుకబడిన ఉన్న ముదిరాజులను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రాధాన్యత కల్పించాలి. ఉచిత చేప పిల్లల పంపిణీలో పథకంలో 100 శాతం మత్స్యకారులకు చేరువే విధంగా పంపిణీ చేపట్టాలి. రాజకీ యరంగంలో ముదిరాజులకు ప్రాధాన్యత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాయలంపాడు అధ్యక్షులు నర్సింహులు, కొత్తపాలెం సురేశ్, హరి,సువర్ణ,పరుశ,మహేశ్,రవి, దౌలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో ముదిరాజ్ మహాసభ సమావేశం..!!

**- నూతన కమిటీ ఎన్నిక., అధ్యక్షుడిగా గొడుగు వెంకటరాజు..**



సమావేశానికి హాజరైన ముదిరాజ్,మత్స్యకార సంఘాల సభ్యులు

**భూత్పూర్,జులై 16,ప్రభాతవార్త :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ సమావేశం మంగళవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని మునిరంగస్వామి దేవాలయ ఆవరణలో జరిగింది.ఈ సమావేశంలో మండల ముదిరాజ్ సంఘాల సభ్యులు, మత్స్యకారులు పాల్గొన్నారు.ముదిరాజ్ మహాసభ భూత్పూర్ మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా భూత్పూర్ పట్టణానికి చెందిన గొడుగు వెంకటరాజు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధ్యక్షుడిగా ఎన్నికయిన గొడుగు వెంకటరాజు గతంలో కూడా గతంలో కూడా అధ్యక్షుడిగా పనిచేశారు,కమిటీ ముదిరాజ్ మహాసభ మండల జనరల్ సెక్రటరీగా జైదు శ్రీనివాసులు,మండల ముదిరాజ్ యువత అధ్యక్షుడిగా అనుప అంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు.ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు ముత్యల బాలప్ప,మేకల సత్యనారాయణ,పులగుర్ల మల్లేష్,ఆకుల వెంకటయ్య,ఆకుల రాములు,పట్నం శ్రీశైలం, బోల వెంకట్రాములు, ఎంకంపల్లి మల్లేష్,చీపుర్ల భీంసేన్,బోయిని కృష్ణయ్య,ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరులో శ్రమదానం..



**ఉప్పునుంతల,జులై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్టూరు గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ మూడవ వార్డులో గ్రామస్తులతో కలిసి యువకులు శ్రమదానం చేశారు. మొహరం పండుగ సందర్భంగా మంగళవారం గ్రామంలో స్థానిక మసీదు వెనకాల చెత్తా చెదారం పేరుకుని అస్తవ్యస్తంగా తయారైందని చెత్తా చెదారాన్ని కాలనీవాసులతో తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ తెలిపారు. అదేవిధంగా పారిశుద్ధ్య సిబ్బందితో ఎస్సీ కాలనీలోని చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించినట్లు ఆయన వెల్లడించారు. కాలనీలను పరిశుభ్రపరచాల్సిందిగా కార్యదర్శి విన్నవించుకోగా తక్షణమే పంచా యతీ సిబ్బందిని పంపించి కాలనీలను పరిశుభ్ర పరిచినట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది సైదులుగౌడ్, నాగార్జున, నిరంజన్, సైదులు, లక్ష్మమ్మ, కాలనీ వాసులు గుద్దటి బాలరాజు, సయ్యద్ సమ్మర్, రామస్వామి, నిరంజన్, జహంగీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషకాహారంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం



**గద్వాల ప్రతినిధి ,జులై 16 ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలతో మమేకమై న్యూట్రిషన్ ఛాంపియన్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు సూచించారు.మంగళవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసూతి శిశు చిన్న పిల్లల పోషణ మరియు పిల్లలలో తీవ్రమైన పోషకాహార లోపం యొక్క సమగ్ర నిర్వహణపై జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్ఏయం, యంఏయం, ఎస్‌యుయం లోపం పిల్లల పోషణ పై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలలో పోలిస్తే ఇప్పటివరకు కొంతమేర అభివృద్ధి జరిగిందని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ కలిసి లోప పోషణతో బాధ పడుతున్న పిల్లలను నార్మల్ స్థాయికి తీసుకురావాలని అదే విధంగా అనీమియాతో బాధ పడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడింది. కావున గట్టు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని, అంగన్వాడి టీచర్, ఎఎన్ఎం, ఆశ ముగ్గురు కలిపి కృషి చేస్తే లోప పోషణ తగ్గించవచ్చని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు తీసుకున్న శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. లోప పోషణతో ఉన్న పిల్లల తల్లిదండ్రులు పరిశుభ్రతను పాటిస్తూ పిల్లలకు ఆహారం ఇవ్వాలని, ఆరోగ్య పరీక్షలు చేయించి ఎన్ఆర్‌సి కి పంపేవిధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సుధారాణి, జడ్పిసిఇఓ కాంతమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ డా.స్రవంతి, డా.రాజు, మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్ సూపర్‌వైజర్స్ తదితరులు ఉన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డులో రోడ్డు పునర్నిమాణ పనులు..!!

**-ముందుండి చేయించిన మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్**



**భూత్పూర్,జులై 16,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డులో ఎడతెరిపిలేని వర్షానికి రోడ్డు గుంతలు, గుంతలు ఏర్పడగా విషయాన్ని వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన చైర్మన్ మంగళవారం వార్డు రోడ్డును పరిశీలించి దగ్గరుండి రోడ్డు పునర్నిమాణ పనులు చేయించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు గద్దం రాములు,సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లిలో అమ్మమాట అంగన్‌వాడి బాట



**ఉప్పునుంతల,జులై 16 ప్రభాతవార్త :** జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడి సూపర్‌వైజర్ బిపాషా తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో అంగన్‌వాడి బాట ర్యాలీని నిర్వహించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లల వికాసం చదువు అంగన్‌వాడి కేంద్రాలలోనే జరిగే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త శిరీష, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ చైర్మన్ వెల్లడి



గాయత్రి రవి కుమార్ యాదవ్

**ఆత్మకూర్ జులై 16 ప్రభాతవవార్త :** గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆత్మకూర్ పట్టణ ప్రాంత ప్రజలు ఉండాలని ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ సూచించారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆమె ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ గడచిన మూడు రోజులుగా పట్టణ ప్రాంతంలో కురుస్తున్న ముసురు వర్షాలకు ఆత్మకూరు మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటుందని అంతేకాకుండా పట్టణంలోని మట్టి మిద్దెలో నివసిస్తున్న వారు దయచేసి అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే వారిని బలవంతంగా అయిన తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె విజ్ఞప్తి. మట్టి మిద్దెలో నివసిస్తున్న వారు దయచేసి అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే వారిని బలవంతంగా అయిన తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఇప్పటికే గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న ముసలి వర్షానికి పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమై ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ఇప్పటికే గడిచిన రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయిన విషయాన్ని పాలకవర్గం గుర్తించి విద్యుత్ అధికారులతో చర్చించి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు పాలకవర్గం కృతనిత్యంతో ఉందని ఆమె అన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను పెంచాలి

**ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి**



**ఇటిక్యాల జులై 16 ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని దాని వల్ల విద్యార్థులు చదువులకు ఇబ్బందులు పడుతున్నారని పెద్దదన్వాడ గ్రామస్తులు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు కు వినతిపత్రం ఇచ్చారు. అలాగే గ్రామానికి బస్సు సౌకర్యం కూడా కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే విజయుడు పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు వారికి హామీ ఇచ్చారు.

## డాక్టరేట్ పట్టా పొందిన వారిని సన్మానించిన ఎమ్మెల్యే



**మక్తల్ టౌన్,జులై 16 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్.ఏ హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అనురాధకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగంలో డా.మాయాదేవి, డా. విజయ్‌కుమార్ జాదవ్ వారి ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందడం జరిగింది. గౌరవ డాక్టరేట్ పొందిన అనురాధ హేమసుందర్‌కి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించారు. కార్యక్రమంలో జిహెచ్ఎం అనిల్‌గౌడ్, పిఆర్‌టియు నాయకులు ఎల్లప్ప టీచర్, తిరుపతి, లక్ష్మారెడ్డి, రమేష్‌కుమార్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలయ్య దర్గా ఉర్సు ఉత్సవాల పరిశీలన



దర్గాను పరిశీలిస్తున్న నాయకులు

**కొత్తకోట జులై 16 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శివారులో వెలసిన హాజరత్ వా హెద్ షా ఖాద్రి (టెక్కటయ్య దర్గా) ఉర్సు ఉత్సవాల వచ్చే నెల అనగా ఆగష్టు 25న ఉన్నందున దర్గాను మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. దర్గా చుట్టుపక్కన మున్సిపల్ నిధుల నుండి సీసీ రోడ్లు వేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని మాజీ ప్రధాన ఉపాధ్యాయులు హజ్రత్ పాషా ఖద్రి మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్‌ను కోరారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనొద్దిన్, రాములు యాదవ్, ఒల్గుమన్ తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, బిఆర్ఎస్ నేత అబ్దుల్ వహాబ్‌లు పాల్గొని సిసి రోడ్ వేసే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానోపాధ్యాయులు పాషా ఖాద్రి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పాలకమండలి ఏర్పడిన తర్వత మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ మున్సిపాలిటీ నిధుల నుండి ఇప్పటి వరకు దర్గా ముందు పైపులు వేసి. సీసీ, మట్టి రోడ్డు వేసి భక్తులకు సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. దర్గా లోపల ప్రత్యేక షెడ్డు నిర్మించి. అందులో సీసీ రోడ్డు వేయించి భక్తుల కోసం టాయిలెట్స్ రూంలు నిర్మించి ట్రాన్స్ఫరం ఏర్పాటు చేసి దర్గా ప్రాంతంలో ఓల్టేజి సమస్యను తీర్చారని గుర్త చేస్తూ భక్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గతంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో కాంపౌండ్ నిర్మించుకుని ఇతర సౌకర్యాలు పొందామని గుర్తు చేస్తూ టెక్కలయ్య దర్గా ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికుంటాయని అన్నారు. అనంతరం దర్గా ఆవరణలో మున్సిపల్ నిధులు మంజూరు చేసి ఎల్ టైపులో సీసీ రోడ్డు వేయించి తమ వంతు సహకారం అందిస్తామని మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ హామీ ఇచ్చారు.

## నివాళులర్పించిన సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి



కొండేరులో భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ట్రస్టు చైర్మన్ సోమనాద్రి

**ఇటిక్యాల జులై 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఎస్సీ కాలనీలో తోక సంజన్న అనారోగ్య కారణంగా మృతి చెందగా మంగళవారం విషయం తెలుసుకున్న శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి 5 వేల రూపాయలను బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం ట్రస్టు చైర్మన్ సోమనాద్రి అందజేశారు. ఆయన వెంట మంద యోహాన్, బిసన్న, బజరన్న, రాజు, మంద లక్ష్మన్న, సిరాజ్, బలరాముడు, తదితరులు ఉన్నారు.

## కళా సేవకుడి అవార్డు ..

**రాధాకృష్ణను సన్మానించిన బాద్మి శివకుమార్**



**జడ్చర్ల,జులై 16 ప్రభాతవార్త :** కళా పోషకుడిగా, కళా సేవకుడిగా, వివిధ సామాజిక, సాంస్కృతిక,కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాధాకృష్ణకు కళా సేవకుడి అవార్డు రావడం అభినందనీయమని సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. బాదేపల్లి పట్టణంలో శుక్రవారం సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. సంస్కార భారతి సేవలో కళాభిమానిగా కళాపోసకుడుగా కళాకారుడుగా కళా సేవకుడుగా సేవలందించే సాంస్కృతిక భక్తి ధార్మిక సామాజిక సాహిత్య రంగంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్న రాష్ట్రస్థాయి కళా సేవకుడు అవార్డు రావడం కళాకారులు పలు సంస్థలు అభినందించారు. కార్యక్రమంలో విఠలయ్య, పాండు, జనార్ధన్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలి

**ఆర్టిసి డిఎం మంజులకు వినతిపత్రం ఇస్తున్న బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**



ఆర్టిసి డిఎం మంజూలకు వినతిపత్రం ఇస్తున్న బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి

**గద్వాల్ జులై 16 ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలని గద్వాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ మంజూల కి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి వినతిపత్రం అందజేశారు .ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రాక ప్రజలు విద్యార్థినిలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా విద్యార్థులు ఆటోలలో పాఠశాలలకు వెళ్తున్నారు .ఈ ప్రయాణం సురక్షితంగా లేదన్నారు కావున మీరు ఈ విషయాలన్నింటిని పరిగణలలోకి తీసుకొని బస్‌లు గ్రామీలు ప్రాంతాలకు బస్సులు ,బస్టాండ్ ఆవరణలో సీసీ.రోడ్డు ,ముఖ్యంగా అయిజ పట్టణంలో మిని బస్ డిపో,విద్యార్థిలకు బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేసి, బస్ కేఎంపిఎల్ పెంచి డీజిల్ ఖర్చులు తగ్గించాలని కోరుకుంటున్నాము .బస్ సౌకర్యం లేని పలు మండలాలూ అయిజ.గట్టు ,రాజోలి ,ఉండవెల్లి ,ఇటిక్యాల,అల్లంపూర్ మండలం గ్రామలలో బస్సులు నడపాలని కోరడం జరిగింది ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవరాస్ ,బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింలు,డబ్బులేటి నరిసింహులు ,అల్లంపూర్ ఈశ్వరి,ఓంకార్,కోట్ల వీరేష్, అశోక్ రెడ్డి,గీతారెడ్డి,వెంకటేష్ యాదవ్ ,లక్ష్మన్ గౌడ్,మండల అధ్యక్షుడు జగదీష్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## రుణమాఫీ జీఓను సవరించాలి

◆ఆర్థిక భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా కొర్రీలు
◆రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి



**వీపనగండ్ల జులై16 ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్) ఆధ్వ ర్యంలో సిపిఎం వీపన గండ్ల మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 567, ఈ నెల 15వ తేదీ ప్రకా రం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి రెండు లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ది కలుగునట్లు సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతుంది అన్నారు. జీఓ ప్రకారం రేషన్ కార్డ్ ఆధారితంగా ఉన్న వారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుం బంతో విడిపడిన వారికి రుణమాఫీ వర్తించకపోవడంతో చాలామంది లబ్ధిదారులు నష్టం జరిగే అవకాశం ఉంది ఆధార్‌కార్డు,పాస్‌బుక్ డేటా, రేషన్‌కార్డు డేటా ఒకటిగా ఉన్న వారికే వర్తింపజేశారు. ఆధార్ కార్డు లేనివారు, ధరణి సమస్యల వల్ల 15 లక్షల మంది పాస్ పుస్తకాలు రాలేదు,రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, జైంట్ లేయ బిలీటి గ్రూప్, రైతు మిత్ర గ్రూప్,కౌలు రైతు దార్లకు ఇచ్చినలోన్ రుణమాఫీ వర్తించదని ప్రకటించడం సరైనది కాదు, వాస్తవానికి ఈ నాలుగు గ్రూపులోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనకబడిన వర్గాల వారు ఉన్నారు. కాబట్టి ఈ గ్రూపులో కూడా వర్తింపజేయాలి. రీ షెడ్యూల్ చేసిన రుణాలుకూడా రుణమాఫీ వర్తించదని నిబంధన పెట్టడంసరైనది కాదు. అదే విధంగా రెండు లక్షలు మించి రుణం పొందిన వారు, రెండు లక్షల పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు. కాబట్టి పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు నాలుగు గ్రూపులకు, కౌలు రైతులకు, రీ షెడ్యూల్ చేసిన వారికి, ప్రతి ఒక్కరికిఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆశన్న, రామకృష్ణ, నక్క ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జూమ్ మీటింగ్



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా వైద్యాధికారులు

**వనపర్తి టౌన్ జులై16 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆదేశంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జూమ్ మీటింగ్ ద్వారా అందరూ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రామచంద్రయ్య రావు, డాక్టర్ మంజుల, డాక్టర్ పరిమళ, డాక్టర్ వంశీకృష్ణ వారి పరిధిలోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అనగా మాత శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిక వ్యాధులు, సీజనల్ వ్యాధులు, టీబి, హెచ్ ఎమ్ ఐ ఎస్ గురించి అందరూ వైద్యాధికారులతో, సూపర్వైజర్లతో, డాట ఎంట్రీ ఆపరెటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి అందుకు సంబంధించిన రిపోర్టును హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ నందు ఆప్డేట్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా డేటా ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వరాచారి, నర్సింగరావు, జాల చంద్రయ్య పాల్గొన్నారు.

## కూలిన ఇల్లు పరిశీలించిన అధికారులు



మూడో వార్డులో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ జయమ్మ

**ఆత్మకూర్ జులై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మూడవ వార్డులో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గొల్ల కృష్ణన్న ఇల్లు కూలిపోవడంతో రెవెన్యూ అధికారులు బాధ్యత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మండల ఆర్ఐ జయమ్మ బాధిత కుటుంబం ఎలాంటి అ ధైర్యానికి గురి కావద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చా రు. పట్టణ ప్రాంతంలో గడచిన మూడు రోజులకు కురుస్తున్న ముసురు వర్షాలకు పట్టణంలోని గొల్ల కృష్ణ ఇల్లు పాక్షికంగా దెబ్బ తినడం జరిగిందని మట్టి మిద్దెలో నివసిస్తున్న వారు తక్షణమే తగుజాగ్రత్తలు తీసుకోని ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆర్ఐ వెల్లడించారు. ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్ఐ జయమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ ఆశ్విని కుమార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోహరం పండుగ సందర్భంగా అన్నదానం



**వీపనగండ్ల జులై16 ప్రభాతవార్త:** మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా ఇంద్రకంటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆ ట్రస్టు చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో మొహరం పండుగ పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పండుగ హిందువులకు ఎంతో ఆరాధ్యమైనటువంటి పండుగని మొహరం సందర్భంగా హిందువులు, ముస్లింలు సంతోషంగా జరుపుకునే పండుగని ఆయన అన్నారు. మొహరం పండుగలో బీర్లు గ్రామంలో తిరుగుతూ హిందువుల యొక్క భక్తిని చాటుకోవడం జరుగుతుందని అలా చేసుకొని బుధవారం నాడు పండుగ ముగింపు జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా పేదలకుఆర్థిక సహకారాలు కూడా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోయువకులతోపాటు గ్రామ ప్రజలు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**కొత్తకోట జులై16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్‌ను ఐదు లక్షలు ఇవ్వాలనివారి కుటుంబంలోని వారసులకు అదే ఉద్యోగం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కొత్తకోట పటంలో అత్యధికంగా వార్డులు వీధులు ఉన్నాయని వాటిలో పని చేయడానికి డ్రైనేజీల శుభ్రము రోడ్డు ఉడ్చడము సిబ్బందిని పెంచాలని కోరారు. ప్రస్తుతము 15 మంది సీపర్స్ 12 మంది కమిటీలు ఏడు మంది డ్రైవర్లు మొత్తం34 మంది పనిచేస్తున్నారని వీరి సంఖ్యను పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికుడు మరణిస్తే 25 లక్షలు ఇన్సూ రెన్స్ సౌకర్యం కల్పించాలని దహన సంస్కారాలకు 30000 ఇవ్వాలని ఆది వారం పండుగ సెలవులు ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ జిఓ ఆర్ టీ నెంబర్ 1037 లో ప్రతిపాదించిన మున్సిపాలిటీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలనుథర్డ్ పార్టీకి చెప్పా లని నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కోరారు. జిఓ ఆర్‌టి నెంబరు 60 జిఓ ఆర్ టి నెంబర్ 63 లో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీగా వేతనాలను చేయాలని ఫిక్స్డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోమున్సిపల్ కార్మికులు కే వెంకటయ్య, జేరాజు, నోవేలు కురుమన్న, ప్రసాద్,మద్దిలేటి, కొండన్న,ఎర్రన్న, లక్ష్మి, శిరీష, సుశీల, సుగుణమ్మ, మనెమ్మ, దివ్య, సరళ పాల్గొన్నారు.

# తల్లితండ్రుల మనోవేదనను తీర్చిన ఎమ్మెల్యే

◆మతిస్థిమితం కోల్పోయిన యువకుడిని బెంగాల్ రాష్ట్రం నుంచి రప్పించిన ఎమ్మెల్యే
◆జీవితాంతం ఎమ్మెల్యే రుణం తీర్చుకోలేము: యువకుడి తండ్రి రాములు



పశ్చిమ బెంగాల్ నుంచి మతిస్థిమితం లేని గద్వాల యువకుడిని రప్పించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, జులై16 ప్రభాతవార్త :** జీవిత చరమాంకం లో తోడు ఉండాల్సిన కన్న కొడుకు మతిస్థిమితం కోల్పోయి గ్రామం,జిల్లా,రాష్ట్రం దాటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని మాల్దా జిల్లా లో రోడ్లపై బంగ్లాదేశ్ సరిహద్దులో అనామకుడుగా తిరుగుతున్న జోగులాంబ గద్వాల జిల్లా వాసి గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప (26)ను అక్కడ ఉన్న స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకుడు తారశంకర్ చేరదీసాడు.వివరాకలు వెళితే గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాములు కుటుంబానికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు తిమ్మప్ప రెండు సంవత్సరాల కింద మతిస్థిమితం కోల్పోయి ఎటు వెళ్లాడో తెలియక తల్లి దండ్రులు వెతికిన ప్రాంతం లేదు.కన్న కొడుకు తప్పిపోవడంతో కొడుకు ఆచూకి కోసం తల్లి దండ్రుల మొక్కని దేవుళ్ళు లేరు కానీ చివరకు వారి మొక్కులు ఫలించాయి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని మాల్దకల్ జిల్లా లో స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు తీర శంకర్ సమక్షంలో తమ బిడ్డ క్షేమంగా వున్నడని తెలియడంతో తల్లి దండ్రుల భారం తీరింది. స్వచ్ఛంద నిర్వాహకులు తిమ్మప్పను చేరదీసి రెండు నెలలు ఆయన యోగ క్షేమాలు చూసుకున్నారు.తిమ్మప్పను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వివరాలు అడి గితే కేవలం ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పేరు మాత్రమే చెప్పారని అంతర్జాలంలో కృష్ణమోహన్ రెడ్డి వివరాలు సేకరించి ఎమ్మెల్యేకు ఫోన్ చేసిమాట్లాడడం జరిగిందని తారశంకర్‌మీడియాముందు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి తల్లిదండ్రులకు సమాచారం అందించి సొంత ఖర్చులతో బెంగాళ్‌రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు విమానంలో మతి స్థిమితం కోల్పోయిన తిమ్మప్పతో పాటు స్వచ్ఛందసంస్థ నిర్వాహకులను కూడారప్పించి వారి సమక్షంలో మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తల్లి దండ్రులకు తిమ్మప్పను అప్ప గించడం జరిగింది. తిరిగి రాడు అనుకున్న కన్న కొడుకు కళ్లముందు తమ చెంతకు చేరడంతో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి జీవితాంతం రుణం ఉంటా మని తండ్రి రాములు తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతిస్థిమితం కోల్పోయిన తిమ్మప్పకు మెరుగైన వైద్యం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వహకుడు తార శంకర్‌ను ఎమ్మెల్యే సన్మానించారు.

# రైతుల ఆశలను వమ్ము చేయెద్దు

### నీళ్ళు వదిలి అండగా నిలవాలి : మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్



విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పిటిసి కృష్ణయ్య

**కొత్తకోట జులై16 ప్రభాతవార్త:** సమృద్ధిగా నీళ్ళు వదిలితే పంట పొలాలను పండించుకోవచ్చు అనే ఆశలతో ఎదురు చూస్తున్న రైతుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయొద్దని సాగునీటిని వదిలి రైతులకు అండగా నిలవాలని మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్టులో మంగళవారం నీటిని పరిశీలించి మాట్లాడారు. నెల ముందు పంపు హౌజ్ నుండి మోటార్ల ద్వారా సరళ సాగర్ ప్రాజెక్టుకు జలశయాన్ని నింపుతుండటంతో రైతులు తమ పొలాల సాగు కోసం సన్నద్ధం అవుతున్నారని వెల్లడించారు. నారుమల్లు వేసుకున్నారు కానీ నీరు విడుదల అవుతుందా లేదా అని అయోమయంలో ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. సకాలంలో నీళ్ళు పొలాలకు రాకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన చెందుతున్నారన్నారు. అలా జరిగితే పెరిగిన నారును ఏం చేయాలో తెలియక సతమతం అవుతున్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతుల పంట పొలాలకు నీళ్ళు వదిలి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కొత్తపల్లి మాసన్న, రవి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలో అధికంగా చార్జీలు వసూలు చేస్తే చర్యలు

● మీ సేవ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్



మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో సమావేశమైన డిఎం తహసీల్దార్

**ఇటిక్యాల జులై 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో కొనసాగుతున్న మీ సేవ కేంద్రాలలో ప్రజల నుండి ప్రభుత్వం నిర్దేశించిన చార్జీలు మాత్రమే వసూలు చేయాలని అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా మీ సేవ కేంద్రాల జిల్లా మేనేజర్ శివ మీ సేవ కేంద్రాల యజమానులకు ఆదేశించారు. మంగళవారం ఎర్రవల్లి చౌరస్తాలో గల 3 మీ సేవ కేంద్రాలను జిల్లా మేనేజర్ తనిఖీ చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తాహసిల్దార్ ధరణి జిల్లా మేనేజర్ శివ మీ సేవ కేంద్రాల యజమానులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మీసేవలో చేసే ప్రతి అమౌంట్ ని క్యూఆర్ కోడ్ ద్వారా చెయ్యాలని అలాగే ప్రతి దరఖాస్తుకు సంబంధించి డాక్యుమెంట్లను తప్పనిసరిగా స్కాన్ చేయాలని మీ సేవ కేంద్రాల నిర్వహకులకు వివరించారు. నిర్దేశించబడిన చార్జీల కంటే ఎక్కువగా వసూలు చేసిన మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ధరణి రిజిస్ట్రేషన్లలో ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐ షంఫీర్, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధనను తొలగించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న కిసాన్ సంఘ్ నాయకులు

**బిజినేపల్లి,జులై 16 ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసేందుకు రేషన్‌కార్డు నిబంధనను పెట్టడం సరైంది కాదని భారతీయ కిసాన్ సెల్ నాయకులు అన్నారు. కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం రైతాంగానికి రైతు రుణమాఫీ చేయడం స్వాగతించదగ్గ విషయం అయినప్పటికి ప్రభుత్వం ఒకవైపు రుణమాఫీ చేస్తూనే పొంతన లేని నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. రుణమాఫీ హామీ నుండి ప్రభుత్వం తప్పుకునేందుకు ఇలాంటి నిబంధనలు పెట్టిందని విమర్శించారు. గత పది సంవత్సరములుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్‌కార్డులు ఇవ్వడం లేదు. ఈపది సంవత్సరాలుగా లక్షల ఉమ్మడి కుటుంబాలుగా చిన్న కుటుంబాలుగా విడిపోవడం జరిగిందన్నారు. ఒక ఇంటిలో తల్లిదండ్రులు, నలుగురు కుమారులు పది సంవత్సరాల క్రితం ఒకే రేషన్ కార్డులో ఉండి ఉంటే అది నేడు 5కుటుంబాలుగా విడిపోయాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ ఐదు కుటుంబాలకు 10 లక్షల రుణమాఫీ జరగాల్సి ఉంటే ఇప్పుడు ప్రభుత్వం పెట్టిన నిబంధన ప్రకారం రెండు లక్షలు మాత్రమే ఈ ఐదు కుటుంబాలకు వర్తిస్తుందని తెలిపారు. ఈ రెండు లక్షల కోసం కుటుంబ కలహాలు ఏర్పడవచ్చు అని తెలిపారు. అనేకమంది రైతు కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్‌కార్డు లేని రైతుకు రుణమాఫీ వర్తిస్తుందా? వర్తించదా అనే సమస్యతో రైతాంగం అల్లాడిపోతుందన్నారు.రుణమాఫీ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని రేషన్‌కార్డు నిబంధనను తొలగించాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. అప్పుల్లోనిండి ఉన్న రైతు రెండు లక్షలపైన ఉన్న అప్పును చెల్లిస్తేనే ఈ రెండు లక్షలు రుణ మాఫీ అవుతుందనే నిబంధన సరైంది కాదన్నారు. 2018 కంటే ముందు ఉన్న అప్పులను కూడా రుణమాఫీ పరిధిలోకి తీసుకోవాలని భారతీయ కిసాన్‌సంఘ్ నాయకులు కోరారు. రుణమాఫీ నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం రైతుల పక్షాన మరోసార ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి జి.చంద్రయ్య, ప్రచారప్రముఖ్ జనుంపల్లి ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ ప్రముఖ్ సంగిశెట్టి స్వామి, మండల అధ్యక్షులు కోట్ల లింగయ్య, వడ్డెమాన్ గ్రామ అధ్యక్షులు అబ్బ ఆంజనేయులు, లట్టుపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, మేకల బంగారయ్య, కేశవులు, శేఖర్, వివిధ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో అందరూ మొక్కలు నాటాలి



వన మహోత్సవంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**మిడ్జిల్,జులై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పిహెచ్‌సి సెంటర్‌లో డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా పిహెచ్‌సి మొక్కలు నాటడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ గీతాంజలి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో పాల్గొని తమవంతుగా మొక్కలు నాటి పెంచాలని తెలిపారు. ఒక్కరు బాధ్యతగా ఆరు మొక్కలు నాటి పోషించి భవిష్యత్ తరాలకు పచ్చని సమాజాన్ని అందించాలని సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్‌లో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని వచ్చే రోగులకు ఆరోగ్యాన్ని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ సాయన్న,ఎమ్మెల్యే డాక్టర్స్ అనూష, సౌజన్య, శశాంక్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, సంపత్ కుమార్, ఏఎన్ఎం రాజేశ్వరి, బాలమణి, అంజమ్మ, గీత, పాండు, వెంకటయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నుంచి నష్టపోకుండా చర్యలు చేపట్టాలి : సిపిఐ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**వనపర్తి రూరల్ జులై 16 ప్రభాతవార్త:** ప్రజలు భరీ వర్షాలకు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ ఆఫీస్‌లో సిపిఐ అనుబంధ ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదు రోజులపాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పలు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు,కె ఎల్ భీమా, జూరాల కాలువలు దెబ్బతినకుండా కాపాడాలి అన్నారు. మిషన్ భగీరథలో పనులు నాణ్యవంతంగా జరగలేదన్నారు. పాన్‌గల్ మండలం కేతేపల్లి లో 100 ఎకరాల ఆయకట్టు గల గుండ్ల చెరువు తూములు సరిగా లేవన్నారు. చెరువు, కుంటల కట్టలు, పంట, పాము కాలువలు వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. ప్రాజుక్టుల కాలువల్లో జమ్ము, మట్టి పేరుకుపోయిందని, కాల్వల గట్లు దెబ్బతిన్నాయని, నీరు వదిలితే తెగిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షపు నీరు ప్రతి చుక్కను విడిచి పెట్టి తాగు నీటికి సద్వినియోగం చేసుకోవాలన్నారు.చాలామంది పేదలు ఇల్లు కట్టుకుని స్తోమత లేక శిథిలమైన ఇళ్లలోనే నివాసం ఉంటుందన్నారని, సురక్షిత ప్రాంతాలకుతరలించాలన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి నీడ కల్పించాలన్నారు. వర్షాలకు పారిశుద్ధ్యం పలు రకాల జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వాటర్ క్లోరినేషన్, తాగునీటి పైపుల లీకేజీల మరమ్మత్తు చేయాలన్నారు.సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## ఆత్మకూరులో 48 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

**ఆత్మకూర్ జులై 16 ప్రభాతవార్త:** గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆత్మకూరు పట్టణ ప్రజలతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వంగా ఉండాలని ఆత్మకూర్ తహశీల్దార్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆత్మకూరు మండలంలోని 48 సెంటిమీటర్ల వర్షపాతం గా నమోదయిందని ఆయన వివరించారు. మండలంలోని కృష్ణా నది తీరా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఇల్లుఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో మండల సిబ్బంది ద్వారా సర్వే చేయిస్తున్నట్లుగా తహశీల్దార్ వెల్లడించారు.

## షాది ఖానస్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్,ఎంఐఎం నాయకులు

**గద్వాల ప్రతినిధి జులై 16 ప్రభాతవార్త:** బీడీ కాలనీలోని షాదీఖానా స్థలాన్ని మంగళవారం కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి శుభాన్, మాజీ సర్పంచు మజీద్‌లు హద్దు బందులు వేయించారు. బీడీ కాలనీ ముస్లిం పెద్దలు, టౌన్ లో ఉన్న మైనార్టీ నాయకులు అందరూ షాదీ ఖానా స్థలాన్ని పరిశీలించడానికి వచ్చినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీరాజ్ ఈఇ



అల్లంపూర్ ఎమ్మెల్యేను కలిసిన జిల్లా పంచాయతీరాజ్ ఈఇ దామోదర్ రావు, డీఈలు

**ఇటిక్యాల జులై 16 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా పంచాయితీ రాజ్ శాఖ సూపరడెంట్ ఆఫ్ ఇంజనీర్ దామోదర్ రావు అలంపూరు ఎమ్మెల్యే విజయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. వీరి వెంట అల్లంపూరు మానవపాడు సబ్ డివిజన్ డిఈలు సలాం, ఆంజనేయులు పాల్గొనగా పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలి

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**ఇటిక్యాల జులై16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లూరు, ధర్మవరం, వేముల, బట్ల దిన్నే, షేక్‌పల్లి, దువాసుపల్లి, గార్లపాడు గ్రామాలకు గద్వాల డిపో నుండి ఆర్టీసీ బస్సులను నడపాలని మంగళవారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి డిపో మేనేజర్ మంజులకు వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా డిపో మేనేజర్ వారితో మాట్లాడుతూ గద్వాల నుండి కర్నూలు నుండి గద్వాలకు వచ్చే ఆర్టీసీ బస్సును వేముల స్టేజిలో నిలుపుదల చేస్తామని డిపో మేనేజర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామాంజనేయులు, మహేశ్, నవీన్, బీమేశ్, రాజు, అనిత్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరి రుణాలు మాఫీ చేయాలి

**మక్తల్,జులై16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులందరి రుణాలను ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో మాఫీ చేయాలని టిడిపి మక్తల్ నియోజకవర్గ నాయకులు బి.మధుసూదన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. అయితే ఎన్నికల తర్వాత రేషన్‌కార్డు ప్రాతిపదికన రుణాలను మాఫీ చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులు పూర్తిగా నష్టపోతారన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అందరి రుణాలను మాఫీ చేయాలని, లేనిచో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

## నేషనల్ లెవల్ కరాటే షోలో సత్తా చాటిన విద్యార్థులు



**మక్తల్ టౌన్,జులై 16 ప్రభాతవార్త:** డ్రాగన్ షోటోఖాన్ కరాటే డు స్పోర్ట్స్ మక్తల్ వారి విద్యార్థులు కర్ణాటక రాష్ట్రంలోని దావనగేర్‌లో నేషనల్ లెవల్ కరాటే టోర్నమెంట్‌లో పాల్గొని బంగారు, వెండి, కంచు పథకల ను సాధించారు. కుంగ్ ఫూ విభాగంలో, బంగారు పతకాలు సాధించిన దీక్షిత,నిహాల్,మాయా,అక్షయ్,అదేవిధంగాకటాస్ విభాగంలో వెండి పతకాలు సాధించిన నాగేశ్వరి, అక్షయ, కన్నయ్యలు వెండి పతకాలు సాధించారని వీరిని సర్టిఫికెట్ కప్పులను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు డ్రాగన్ షో కరాటే డు స్పోర్ట్స్ స్టైల్ చీఫ్ సలాంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్, వైస్ ప్రెసిడెంట్ కె.అంజన్‌ప్రసాద్, ఊషు సెక్రెటరీ టోర్న మెంట్‌ఇంఛార్జి మొహమ్మద్ సలీం, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

**ఊర్కొండ, జులై 16 ప్రభాతవార్త:** పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని మాధారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిచల్‌రెడ్డి అన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సహకారంతో మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంటయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధి ద్వారా మంజూరైన రూ.58,500 వేల చెక్కును మంగళవారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిచల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థికసహయం కోసం సీఎంరిలీఫ్ ఫండ్‌కుధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు లోహిత్‌రెడ్డి, మండ్ల యాదగిరి, వెంకటయ్య, గోవిందు, జంగిలి ఉన్నారు.



## మక్తల్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**మక్తల్ టౌన్,జులై16 ప్రభాతవార్త:** మక్తల్ పరివాహక ప్రాంతంలో గల సంగంబండ రిజర్వాయర్‌లో లెవల్ లెఫ్ట్ కెనాల్ (బండరాయి తొలగింపు అనంతరం) తొలగించిన తర్వాత ఈ రోజు స్థానిక ఎమ్మెల్యే కాలువను ప్రారంభించారు. గుర్లపల్లి దాసర్‌దొడ్డి, వానాయకుంట, వడ్వాట్ తదితర ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన నీళ్ల ఈ రోజు రావడంతో ఆయా పరివాహక గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,గుర్లపల్లి కాంగ్రెస్‌నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి సామాగ్రి అందజేత



ఇంటి నిర్మాణ సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 16 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీలో అంకమోనికుంట గ్రామానికి చెందిన ఒంటరి మహిళ అమృత ఇంటి నిర్మాణ సామాగ్రిని జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ సమకూర్చిన ఇంటి సామాగ్రిని యువసేన నాయకులు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా జంగయ్య యువసేన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొందిన వెంటనే ఇంటికి కావాల్సిన సామాగ్రిని అందిస్తామని హామీ ఇచ్చామని, హామీలో భాగంగా మంగళవారం నేరవేర్చామని తెలిపారు.సామాగ్రి అందజేసిన జంగయ్య యాదవ్‌కు అమృత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నరేష్‌యాదవ్, మల్లేష్, శేఖర్‌గౌడ్, రాములు, లింగయ్య, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**వెల్దండ, జూలై 16 ప్రభాతవార్త:** కొట్ర చౌరస్తా సమీపంలో ఉన్న శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాల పేరిట అనుమతులు ఉండి డీ-ఐకాన్ పబ్లిక్ స్కూల్ బోర్డు పెట్టిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పాఠశాల బస్సు మీద శాస్త్ర స్కూల్ పేరిట నడుపుతున్నారని, విద్యాశాఖ అధికారులుపాఠశాలపై విచారణ జరిపి చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నితిన్, మల్లేష్, సంతోష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

## టీడీపీ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన బక్కని నర్సింహ్ములు



పాదయాత్రగా వచ్చిన నాయకులకు సంఘీభావం తెలుపుతున్న బక్కని నర్సింహ్ములు

**వెల్దండ, జూలై 16 ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గెలువడంతో మోహినబాద్ మండలానికి చెందిన యాదయ్యగౌడ్ మొక్కులు చెల్లించడానికి చిలుకూరి బాలాజీ దేవాలయం నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రకు బయలుదేరారు.వెల్దండ మండల కేంద్రానికి విచ్చేసిన పాదయాత్రను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహ్ములు పాదయాత్రకు సంఘీభావం తెలిపి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యమ్రకంలో తాలూకా కో కన్వీనర్ యాదిలాల్, మండల పార్టీ అధ్యక్షులు పూరి వజ్రలింగం, నాయకులు సింహారెడ్డి, బ్రహ్మంతో పాటు తదితరులు ఉన్నారు.

## ఈనెల 26,27,28 తేదీల్లో ఫొటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రొఫెషనల్ ఫొటోఅండ్ విడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26,27,28 తేదీల్లో జరిగే ఫొటో ఎక్స్పోకు సంబంధించిన పోస్టర్లను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి రామాంజనేయ ప్రసాద్, రవికుమార్, గోపాల్,జిల్లా అధ్యక్షులుగంజి శ్రీనివాస్, రాష్ట్ర కమిటి సభ్యులు లక్ష్మీనారాయణ, సయ్యద్,నుస్రత్, రాఘవులు, నర్సప్ప,సత్యం యాదవ్, కృష్ణయాదవ్, కుమ్మరి నర్సింహ, కరీం, బాలరాజు, హరీష్, రహమత్, నందు, సుదర్శన్‌రెడ్డి మిగతా ఫొటోగ్రాఫర్లు విడియో గ్రాఫర్లు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్ల అందజేత



**చిన్నచింతకుంట,జులై 16 ప్రభాతవార్త:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో కనుగొని మంగళవారం బాధితులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బండ్రవల్లికి చెందిన బాలకృష్ణ, దమగానపూర్‌కు చెందిన రామాచారి, ఉంద్యాలకు చెందిన మహెందర్‌లు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. దాంతో చిన్నచింతకుంట పోలీసులకు ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేశారు.టెక్నాలజీ ఆధారంగా సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని బాధితులకు ఎస్ఐ ఆర్.శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు.

# ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలి

- రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి బస్సులు నడుపాలి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి బస్సులు నడపాలని, ప్రయాణీకులకు మెరుగైన సేవలందించాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం నూతనంగా నాగర్ కర్నూల్ నుంచి తూడుకుర్తి మీదుగా వనపర్తి వెళ్లే బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదే విధంగా స్వయంగా ఎమ్మెల్యే నూతన బస్సును నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో అనేక రూట్లలో బస్సులను రద్దు చేశామని, వాటి వివరాలను తెలుసుకొని ప్రతి గ్రామానికి మళ్లీ బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు ఎంతో లాభదాయకంగాఉందని, అదే విధంగా 2250 కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. నూతన బస్సు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆర్టీసీ అధికారులతో పలువురు వైద్యశాల విద్యార్థినులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



బస్సును నడిపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి
- తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

**బిజినేపల్లి,జులై 16 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు దృష్టి సారించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డా. కూచకుల్ల రాజేష్‌రెడ్డి సూచించారు. మంగనూరు గ్రామంలో మంగళవారం ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. గత కాలంగా గ్రామానికి సరఫరా అవుతున్న భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గంగారం నుండి మంగనూరు గ్రామానికి నీటి సరఫరా పైప్‌లైన్ ఎత్తు ప్రాంతం కావడంతో సరఫరాలో సమస్యలు తలెత్తి పైప్‌లైన్ లీకేజీ, అప్పుడప్పుడు పగిలిపోవడం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సంబంధిత శాఖ అధికారులను పిలిపించి త్రాగునీటి సమస్య రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఎక్కడ తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి గ్రామస్తుల విద్యుత్ సమస్యను అడిగి తెలుసుకున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన గాలివీచిన గ్రామంలో కరెంటు తీస్తున్నారని గంటల తరబడి కరెంటు కోతలతో ప్రజలు రాత్రివేళ దోమలు, ఈగలు విష పురుగులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యుత్ ఏఈ, డీఈలను పిలిపించిన ఎమ్మెల్యే కరెంటు కోతలపై ఆరా తీశారు. గ్రామంలోని విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మలు తగలడం వల్ల సమస్య తలెత్తుతుందని వెంటనే సమస్యపరిష్కారం చేస్తామన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. ప్రజా పాలనలో ప్రజలు నేరుగా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, జీరో విద్యుత్ బిల్లులు, త్వరలోనే రైతు రుణమాఫీ చేయబోతుందన్నారు. రైతులు ఎక్కడ అధైర్యపడవద్దని అర్హులైన వారి రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మిద్దెరాములు, మల్లికార్జున్‌రెడ్డి, జాలం నాగయ్య, మేకల మాసయ్య, కృష్ణయ్య, బొడ్డు శ్రీరాములు, కొంగరి రాములు,శివ, నరేష్, నజీర్, గోవింద్ నాయక్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.



విద్యుత్ సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న గ్రామస్తులు

## కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై16 ప్రభాతవార్త:** కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. తూడుకుర్తి గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి స్వగ్రామమైన తూడుకుర్తి గ్రామంలో పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన పీర్లను దర్శించుకొని ప్రత్యేక ఫాతిహా కార్యక్రమాలు నిర్వహించారు. పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యేను పలువురు ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# విద్య జీవితానికి వెలుగునిస్తుంది

- ప్రొ॥ డి. కరుణాసాగర్



**బిజినపల్లి,జులై 16 ప్రభాతవార్త :** సంపద కంటే చదువు గొప్పదని విద్య జీవితానికి వెలుగునిస్తుందని ప్రొ॥ డి. కరుణాసాగర్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అటానమస్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రొ॥ డి. కరుణాసాగర్ మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పాలెం కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, తాను ఉస్మానియాలో జరిగిన రోజుల్లో ఎంతోమంది మిత్రులు ఈ కళాశాల నుంచి యూనివర్సిటీలో తనతో పాటు చదివారని గుర్తు చేశారు. మారుమూల పల్లె ప్రాంతంలో ఆనాడు తోటపల్లి సుబ్బయ్య అన్ని వసతులతో డిగ్రీ కళాశాలు స్థాపించడం గొప్ప విషయం అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో పట్టణాల కంటే పల్లెల్లో చదువు మంచి విజ్ఞానాన్ని అందిస్తుందని ఆ కోవలోనే పాలెం కళాశాలకు గొప్ప చరిత్ర ఉందన్నారు. పూర్వ విద్యార్థి డా.అనుపటి మల్లికార్జున్ మాట్లాడుతూ తోటపల్లి సుబ్బయ్య స్థాపించిన విద్యాలయాల్లో చదివిన ఎందరో ప్రపంచంలోని అన్ని ఖండాంతరాల్లో ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు. పాలెం కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం పూర్వవిద్యార్థిగా తనకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఎంతో మందికి జ్ఞానమనే బిక్షపెట్టిన పాలెం విద్యాలయాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. ఎంతో మంది పాలెం విద్యా సంస్థల్లో చదివిన వారు ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో చదివిన విధంగా ఫీల్అయ్యే వారిని అంతా గొప్ప చరిత్ర ఉన్నపాలెం కళాశాల అభివృద్ధి కోసంఅహర్నిశలు కృషి చేస్తామన్నారు. విద్య అనేది చీకటి నుండి వెలుగునిచ్చే ఉద్యమమని విద్యనందించే కళాశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రిన్సిపల్ విద్యారాణి మాట్లాడుతూ అటానమస్ రావడానికి కళాశాల సిబ్బంది పూర్వ విద్యార్థులు, గ్రామస్తుల సహకారం ఎంతో ఉందని తనహయాంలో కళాశాలకుగుర్తింపు రావడం మర్చిపోలేనిది అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శాలిని ఉమారాజు, పెబ్బేటి మల్లికార్జున్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బుడ్డయ్య, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ లావణ్య, పూర్వ విద్యార్థులు సురేందర్, అరవింద్, గోపాలస్వామి, శారద, టీచర్ అమర్ నారాయణ్‌చౌదరి, గంధం వెంకటేష్ పాల్గొన్నారు.



కళాశాల సిబ్బందిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

# మహబూబ్‌నగర్‌లో భారీ వర్షం

- పలుచోట్ల కూలిన ఇండ్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 16 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో మంగళవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షానికి భారీగా వర్షపు నీరు రోడ్లపై చేరడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 45వ వార్డు, టిడిగుట్ట ప్రాంతంలోని నూతనగంటి రాములు, లక్ష్మమ్మకు చెందిన మట్టిమిద్దె కూలిపోయింది. ఇల్లు కూలిపోవడంతో బాధితులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.





కూలిన ఇల్లు

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టిడిగుట్టలో నివాసం ఉంటున్న పూసలొల్ల ఇండ్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాలుగు ఇండ్లు కూలిపోవడంతో ఆ ఇండ్లల్లో నివాసం ఉంటున్న పూసలొల్లను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ అర్బన్ నయాబ్ తహసిల్దార్ తాత్కాలికంగా కమ్యూనిటీ భవనంలో వసతి ఏర్పాటు కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వీలైనంత త్వరగా సహకారం అందేలా చర్యలు తీసుకొంటామని, మీకు అండగా నిలిచి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వారికి అవసరమైన దుప్పట్లు, పండ్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, నయాబ్ తహసిల్దార్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూలు వద్దు..అంగన్‌వాడీ ముద్దు

**రాజాపూర్,జులై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ముదిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడి టీచర్లు అమ్మమాట, అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం అంగన్‌వాడి టీచర్లు రాజాపూర్, ముదిరెడ్డిపల్లి గ్రామాలలో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు అలివేల, రవికుమారిలు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ వద్దు అంగన్‌వాడి ముద్దు అంటూ మూడుసంవత్సరాల నుండి ఐదారుసంవత్సరాల పిల్లలందరూ అంగన్ వాడిలో చదువుకోవాలని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అంగన్‌వాడీలను నిర్వహిస్తుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి బడిలో చేర్పించాలని విద్యార్థులకు పౌష్టికఆహారంతో పాటు విద్యాబుద్దులు నేర్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గౌసియాబేగం, శాంతమ్మ, రేణుక,జయమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఆయమ్మ స్వరూప, శివలీల, హేమలత, పద్మ, అనసూయ, రాధా, నాగమణి పాల్గొన్నారు.

## మేజిస్ట్రేట్ ఎదుట నిందితుల హాజరు

**లింగాల,జులై 16 ప్రభాతవార్త:** ఈనెల 11న లింగాల మండల కేంద్రానికి చెందిన మాకం చిన్న రాములు ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. అదేరోజు మాకం చిన్నరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై జగన్‌మోహన్ దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఈనెల 10న రాత్రి 12 గం.ల సమయంలో కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా రోడ్లపై తిరుగుతూ లింగాల మండల కేంద్రంలోని కొన్ని సిసి కెమెరాల్లో నమోదైందని తెలిపారు. సిసి కెమెరాల నిఘా ప్రకారం ప్రతిరోజు పాత నేరస్తులను విచారణ చేపడతుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. ఆ ముగ్గురు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారణ చేపట్టగా చేసిన నేరమును ఒప్పుకున్నారని తెలిపారు. చోరీకి పాల్పడిన వ్యక్తులలో మొదటి వ్యక్తి బళ్ళారి అజయ్, రెండవ వ్యక్తి ధనుంజయ్, మూడవ వ్యక్తి లింగస్వామి సొమ్మును దొంగిలించి గ్యాంగ్ పెద్ద అయిన బళ్ళారి అజయ్ వద్ద ఉంచారని, బళ్ళారి అజయ్‌ని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు.బళ్ళారి అజయ్‌అనే వ్యక్తి 7 నేరాల్లో నేరస్తుడుగాఉన్నాడని తెలిపారు. తగు చర్య నిమిత్తం మంగళవారం అచ్చంపేట కోర్టులోమేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

## ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

**మాగనూరు,జులై 16 ప్రభాతవార్త:** మండలంలోని పెగడబండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెగడబండ గ్రామంలో హెడ్మాస్టర్‌గా పి.నరెందర్ ఇటీవలే ప్రమోషన్‌లో భాగంగా కృష్ణా మండలం కుస్నీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లడం జరిగింది. కావున ఇంతకు ముందు పని చేసిన పెగడబండ గ్రామంలో విద్యార్థులు వారితల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు.తమ గ్రామంలోని పాఠశాల విద్యార్థులను ఎంతో మెరుగైన విద్యనందించారని పెగడబండ ప్రాథమిక పాఠశాలను జిల్లా లెవల్‌లో పేరు తీసుకొచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి,పి.నర్సిరెడ్డి, బుచ్చయ్యశెట్టి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గ్రామ యువకులు గోవిందు, గోపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ లక్ష్మి, సి.మహాదేవ్, శ్రీవిద్య, నారాయణరెడ్డి, తిమ్మప్ప, విద్యార్థులు పెద్ద ఎత్తున వీడ్కోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గొంతులో మాంసం ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి

**తెల్కపల్లి,జులై 16 ప్రభాతవార్త:** గొంతులో మాంసం ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొనిగారి రాజు (35) మంగళవారం మధ్యాహ్నం భోజనం చేస్తుండగా మాంసం ముక్క గొంతులో ఇరుక్కోగా వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు రాజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు

## జీలుగ పంట సాగు వల్ల అధిక లాభాలు

**లింగాల,జులై 16 ప్రభాతవార్త:** జీలుగ పంట సాగు చేయడం వల్ల చౌడే నేలల ఉత్పాతకతను పెంచుకోవచ్చని వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం లింగాల శివారులో రైతు సాగు చేసిన జీలుగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం 60 శాతం రాయితీతో జీలుగ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నిస్సారవంతమైన భూములకు సత్తువ కల్పించే సత్తా పచ్చిరొట్టె ఎరువులకు ఉందని అన్నారు. పొలంలో తొలకరి జలల్లులకు జీలుగ విత్తనాలను విత్తుకొని 50 శాతం పూతదశలో ఉన్నప్పుడే భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం ఎకరానికి 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లితే మొక్కల అవశేషాలు త్వరగా కుళ్ళిపోయి పచ్చిరొట్ట ఎరువులు తయారవుతాయని తెలిపారు. రైతులు ఎకరానికి 12 నుంచి 15 కిలోల జీలుగ విత్తనాలు విత్తుకోవడంవల్ల 8 నుండి10 టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభిస్తుందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులో ఆరు కిలోల నత్రజని, ఒకటి నుంచి ఒకటిన్నర కిలోల భాస్వరం, పొటాషియం భూమిలో స్థిరీకరణంగా ఉంటాయని అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏఈఓ సురేంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి భాగం..

అందరం కలిసి కట్టుగా అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు బోయజ్, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, గొల్లబాబు, సత్యరెడ్డి, డబ్బా సలీం, మండల అధ్యక్షులు బిచుపల్లి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను,చర్లపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాబు, మోహన్ రెడ్డి కానాయపల్లి మాజీ ఉపసర్పంచ్, గోకరయ్య, యూత్ అధ్యక్షులు శివయాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రాములు యాదవ్, రాములు సాగర్, సాయిలు యాదవ్, నవీన్, శ్రీకాంత్, శ్యాం, ప్రశాంత్,సుభాస్, సందవెంకటేష్, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు సాగర్, అమడబాకులు మన్యం, శ్రీను, దాసు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి భాగం..

పనులకు సిద్ధమాయ్యారని, కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇదారు రోజుల్లో జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుంటుందని, అనంతరం రిజర్వాయర్లు నింపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ ఛర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యంరెడ్డి, విక్రమ్,సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డి.ఆర్ విజయ్, భీమ్ రెడ్డి ప్రభాకర్ గౌడ్, డి.వై రామన్న, ఆనంద్‌గౌడ్,చంద్రశేఖరరెడ్డి, రామకృష్ణరెడ్డి,విజయ్‌రెడ్డి,నాగన్న, రంగస్వామి, కురుమన్న,రాఘువేంద్ర రెడ్డి, శ్రీరాములు, ఆనంద్‌రెడ్డి, ఆలీ సురేష్, గోవిందు,ధర్మ నాయుడు, సవారన్న,పురుషొత్తంరెడ్డి,సంతోష్, పూడూరు చిన్నయ్య, రాజు, ఈ రహీముద్దీన్, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంలో బిజెపి జెండా ఎగరాల్సిందే

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇది అని చెప్పారు. సీఎం నియోజకవర్గంలో బిజెపి గెలవకూడదని కాంగ్రెస్ ఎన్నో కుట్రలు చేసిందన్నారు. సీఎం నియోజకవర్గంలో గెలవడం అంటే అంత ఈజీ కాదని, ప్రతి కార్యకర్త కష్టమే నా ఈ గెలుపు సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలన్నారు. తాను ప్రతి ఊరికి వస్తానని, ప్రతి కార్యకర్త గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని ప్రజల్లో నమ్మకం కల్పించాలన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్లక్ష్యంచేయొద్దని కోరారు.సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.